ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం


సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 207 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 7 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

### 12న జరపాలని నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 6 (ప్రభాత ఉదయం)**



నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్



**బీహార్ , నవంబర్ 6 (ప్రభాత ఉదయం)**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో, తొలి దశలో భాగంగా 121 నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. మిగిలిన స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**డిప్యూటీ సీఎం కారుపై దాడికి యత్నం**

తొలి విడత పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే ముగిసినప్పటికీ, లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు.

లఖిసరాయ్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కొందరు వ్యక్తులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనంపై చెప్పులు, పేడ విసిరి, 'ముర్దాబాద్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన వాహనం ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒక్క ఘటన మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

# కలిసికట్టుగా పని చేయాలి

### ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని సూచన

### ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచన

### చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు

### బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి

### మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం

**హైదరాబాద్, నవంబర్ 6 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.





## రేవంత్‌పై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

### ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్ 6 (ప్రభాత ఉదయం)**

ముస్లింల పట్ల బెదరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

## దేశంలో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రథమ స్థానంలో ఉన్నాం

### చిరస్థాయిగా నిలిచే విధంగా పనిచేయాలి: డీజీపీ బి.శివధర్ రెడ్డి

### తెలంగాణ పోలీస్ భవిష్యత్తు మీరే

### అతిపెద్ద ప్రొబెషనరీ డీఎస్పీల బ్యాచ్‌తో డీజీపీ బి.శివధర్ రెడ్డి



డీఎస్పీ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుక్ విడుదల చేస్తున్న డిజిపి శివధర్ రెడ్డి



శిక్షణ కోసం సిద్ధమైన నూతనంగా ఎంపికైన డిఎస్పి లు



సమావేశంలో ప్రసంగిస్తున్న డీజీపీ శివధర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (బండ్లగూడ), నవంబర్06 (ప్రభాత ఉదయం) దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ ప్రథమ స్థానంలో ఉందని,ఆ స్థాయిని నిలుపుకోవాల్సిసిన బాధ్యత ప్రొబేషనరీ డీఎస్పీల పైనే కూడ ఉందని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి అన్నారు. నిరంతరం పోలీసు సమాజంలో సేవలు అందిస్తూనే ఉంటారని గుర్తు చేశారు.గురువారం నగర శివారు లోని రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్,టీజీ సీఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్,ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా,శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ భగవత్,పోలీస్ కమిషనర్లు విసి సజ్జనార్ (హైదరాబాద్),సుధీర్ బాబు(రాచకొండ),అవినాష్ మహంతి(సైబరాబాద్) తదితరులు పాల్గొని ప్రసంగించారు.దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి అడుగుపెడుతున్న 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో కూడుకున్న అతి పెద్ద బ్యాచ్ ఇదేనని వెల్లడించారు.రానున్న పది నెలల శిక్షణ కాలం నాయకత్వ పయనానికి అకాడమీ పునాది వేస్తుందని,ఈ అకాడమీ వాతావరణం మీలో క్రమశిక్షణ,సమయపాలన,దృక్పథంలో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు.డిజిపి మాట్లాడుతూ..పోలీస్ అధికారి కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా దాని ఆత్మను అర్థం చేసుకోవాలని,నిష్పాక్షికత,ఓర్పు,సహానుభూతి వంటి విలువలే ఒక అధికారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు.ప్రజలు మిమ్మల్ని అధికారులుగా కాదు న్యాయప్రతినిధులుగా చూస్తారని చెప్పారు.శిక్షణ కఠినమైనదే అయినా ప్రతి క్రమశిక్షణా చర్యలో ఒక అర్థం ఉందని, డ్రిల్,వ్యాయామం,సమిష్టి కృషి ఇవన్నీ మీలో ఆత్మనిగ్రహం పెంచుతాయని ప్రొబేషనరీ డీఎస్పీలకు వివరించారు.క్రమశిక్షణ అంటే శిక్ష కాదు,సంసిద్ధత అని స్పష్టం చేశారు.గ్రేహౌండ్స్,ఆక్టోపస్,సీఐ సెల్,టీజీసీఎస్‌బీ,ఈగిల్ వంటి ప్రత్యేక సంస్థల ద్వారా తెలంగాణ పోలీస్ ఆధునిక పోలీసింగ్‌లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని,కమాండ్ కంట్రోల్ సెంటర్,షీ టీమ్స్,భరోసా సెంటర్స్,కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలకు నిదర్శనాలని తెలిపారు.ఈ బ్యాచ్‌లో 38 మంది మహిళా అధికారులు ఉండటం గర్వకారణమని,తెలంగాణ పోలీస్ భవిష్యత్తు మీరే అని అన్నారు.గౌరవం,సమానత్వం ఇక్కడి నుంచే ప్రారంభమవ్వాలని సూచించారు.నాయకత్వం అధికారంతో ప్రారంభమవదని,మీ ప్రవర్తన,నిజాయితీ,సహానుభూతి, సహచరుల పట్ల సానుకూలత ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని అన్నారు.ఇతరులను నడిపించాలంటే ముందుగా సేవ నేర్చుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రజలు తమ పోలీసులపై అపార విశ్వాసం కలిగి ఉన్నారని,ఆ విశ్వాసం మనం సంపాదించుకుందని,సేవతో గౌరవం పొందడం మన నినాదమని తెలిపారు.యూనిఫాం ధరించే ప్రతి సారి ఆ విలువలు మీ ప్రవర్తనలో ప్రతిఫలించాలన్నారు.ప్రొబేషనరీ అధికారులకు మూడు ప్రాథమిక విలువలను పాటించాలని సూచించారు.నిజాయితీ,సహానుభూతి,వృత్తి నైపుణ్యత ఎవరూ చూడని వేళల్లో కూడా సత్యనిష్ఠగా ఉండాలని,పౌరుడి భావనను అర్థం చేసుకోవాలని,పనిలో ప్రావీణ్యం సాధించాలని తెలిపారు.పోలీస్ అధికారికి నిజమైన అధికారం యూనిఫాం మీద ఉన్న నక్షత్రాల వల్ల రాదనీ,ప్రజల కళ్లలో కనిపించే విశ్వాసం వల్ల వస్తుందని చెప్పారు.భద్రత,గౌరవం,న్యాయం,వృత్తి నైపుణ్యతకు ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు.డీజీపీ తన ప్రసంగం ముగింపు సందర్భంగా విధి నిర్వహణతో గౌరవం,సత్యనిష్ఠతో నాయకత్వం,కరుణతో రక్షణ కల్పించేలా శిక్షణ పొందాలన్నారు.అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ మాట్లాడుతూ..పది నెలపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమానికి సంసిద్ధులై ఉండాలని అన్నారు.మొదటి దశలో 42 వారాలపాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సిలబస్ కాపీలను డిజిపి ఆవిష్కరించారు.శిక్షణ పొందుతున్న ట్రైనీలు వారి అనుభవాలను పంచుకున్నారు.ఐజిపిలు ఎస్.చంద్రశేఖర్ రెడ్డి,ఎం.రమేష్,రమేష్ నాయుడు,అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు,మురళీధర్,జి కవిత తదితరులు పాల్గొన్నారు.




## మూడ్రోజుల పాటు మందు బంద్

### జూబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారుల నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 6 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది:

**మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి**

**జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే...**

**ఆందోళన బాట తప్పదు:యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ**

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం**


సమావేశంలో పాల్గొన్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ప్రతినిధులు



సమావేశంలో ప్రసంగిస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (శంకర్ పల్లి), నవంబర్ 6(ప్రభాత ఉదయం) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలి

**ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్: కే.ఏసురత్నం**

కూకట్ పల్లి, నవంబర్ 6(ప్రభాత ఉదయం) మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్: కే.ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనపల్లి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బోరబండ ప్రాంతంలో కళ్యాణ్ నగర్ లోని పారిశుద్ధ్య కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులనీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. గతంలో ఉన్న జిహెచ్ఎంసి కమిషనర్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పారిశుద్ధ్య పనులు విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సంవత్సరానికి 15 క్యాజువల్ లీవులు ఇవ్వాలని జోనల్ కమిషనర్లకు సర్కిల్ కమిషనర్ లకు సర్క్యులర్ నెంబర్:632/%దీ3/రాఔా/+ఎవీజ%/2014/194, తేది:10/07/2024 గ్రేటర్ కమిషనర్ పంపడం జరిగిందని తెలిపారు. అయితే ఈ ఆర్డర్ ను ఈరోజు వరకు కూడ అమలు చేయకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నారు. కార్మిక చట్ట ప్రకారం రావలసిన క్యాజువల్ లీవులు కూడ అమలు చేయకపోవడం నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.మున్సిపల్ లో పనిచేసే కార్మికులందరూ బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి కార్మికులు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గానికి చెందిన కార్మికులు విధులు నిర్వహిస్తారు. ఈ కార్మికులకు పండుగ, జాతీయ సెలవులు కూడ అమలు చేయకపోవడం కార్మిక చట్టాలని తుంగలో తొక్కుతున్నారని అధికారులపై మండిపడ్డారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చేనెల మున్సిపల్ కార్మికుల సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ప్రేమ్ కుమార్, రేణుక, కృష్ణ, రుక్మిణి,కొమురమ్మ, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు




## ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్6(ప్రభాత ఉదయం)ఈనెల 8 నుంచి 10 వరకు కొత్తగూడెం భద్రాది జిల్లాలో ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనర్సయ్య తెలిపారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జి. రామ్ చరణ్ అండర్ 17 విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారుడు జి.రామ్ చరణ్ ను హెచ్ఎం వెంకటనర్సయ్య, ఉపాధ్యాయుడు బండి విష్ణు, పీఈటీ నరేష్ సన్మానించారు.



బొల్లారంలో బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులు

## బొల్లారంలో శ్రీ భవానీ శంకర స్వామి ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

పటాన్ చెరు, నవంబర్ 6(ప్రభాత ఉదయం)శ్రీ భవానీ శంకర స్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. గురువారం సాయంత్రం నుండి సోమవారం వరకు జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలు విఘ్నేశ్వర స్వామి పూజ, ధ్వజారోహణంతో పూజలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం నాడు చండీ హోమం, శనివారం భవానీ శంకర స్వామి కళ్యాణోత్సవం, ఆదివారం రుద్ర హోమం, సోమవారం నవగ్రహ హోమం, భవానీ శంకర స్వామి, సాయిబాబా వార్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ బాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన ఆప్రకటనలో పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించు కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన ప్రధాన అర్చకులు నాగార్జునాచార్యులు తెలిపారు.



## ఫతేనగర్‌లో వైభవంగా శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి పునఃప్రతిష్ఠ

**ఉత్సవ ఊరేగింపు, స్వంత ఖర్చుతో మహోత్సవాన్ని ఘనతపరిచిన దాత కంచి మహేందర్**

బాలానగర్, నవంబర్ 6 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్ పరిధిలోని శ్రీ శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న జీర్ణోద్ధారణ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు భాగంగా బుధవారం సాయంత్రం దేవతల అలంకార రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి దాతగా, నిర్వాహకుడిగా వ్యవహరిస్తున్న కంచి మహేందర్ స్వయంగా అన్ని ఏర్పాట్లను తానే భరించడం విశేషం. భక్తుల సౌకర్యం కోసం బాధ్యతను తీసుకుని ఏ విషయంలోనూ రాజీ పడకపోవడం స్థానికంగా ప్రశంసల పర్వాన్ని తెచ్చింది. డప్పులు, భజన బృందాలు, మేళ తాళ ధ్వనులతో కూడిన ఈ పర్యటనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలు చేశారు. రథంపై వివిధ అలంకార విరాజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీధి వీధి భక్తులతో కిక్కిరిసిపోయింది. దేవాలయం అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం అవసరమైనా ముందుండే మహేందర్ పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందిభావోద్వేగంగా గుర్తైన కంచి మహేందర్: జీర్ణోద్ధారణ పనులు పూర్తయ్యాక పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు కూడా మరింత వైభవంగా చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తి, సేవ, సనాతన సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పునఃప్రతిష్ఠ మహోత్సవ ఊరేగింపు ఫతేనగర్‌కు కొత్త ఊపునిచ్చింది. భక్తి కార్యక్రమాలలో ముందుండి ఇలాంటి సేవలు అందిస్తున్న దాత కంచి మహేందర్ సేవా తపస్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుంది.


ప్రచారంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే

## నవీన్ యాదవ్ గెలవడం అత్యంత అవసరం

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం విస్తృత ప్రచారం-**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రోజురోజుకూ వేగం పుంజుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి ప్రముఖ నేతలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విస్తృత ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఇంటింటి ప్రచారం (డోర్ టు డోర్ క్యాంపెయిన్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు నిజమైన అభివృద్ధిని కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్న ఈ సమయంలో నవీన్ యాదవ్ గెలవడం అత్యంత అవసరం. ఆయన విజయం అంటే ప్రజల విజయం, అని అన్నారు. ప్రతి ఓటరిని ప్రత్యక్షంగా కలుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నాం. పాలకుర్తి నియోజకవర్గం నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు వచ్చి ప్రచారంలో భాగమవుతున్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుంది, అని తెలిపారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మహిళా శక్తి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశించింది. నవీన్ యాదవ్ ని గెలిపించి ఆ అభివృద్ధి యాత్రను కొనసాగిద్దాం, అని పిలుపునిచ్చారు.. ఈ ప్రచార కార్యక్రమంలో పాలకుర్తి నుండి వచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు, అలాగే జూబ్లీహిల్స్ బూత్ స్థాయి నాయకులు పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించారు.. ఈ కార్యక్రమం లో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రవి ఫుడ్స్ కార్మికులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పిస్తున్న మైలార్ దేవుపల్లి ఇన్స్ పెక్టర్ పి నరేందర్

## అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇన్స్ పెక్టర్ పి.నరేందర్**

బుద్వేల్, నవంబరు 6 (ప్రభాత ఉదయం): సైబర్ క్రైమ్ల పట్ల విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు అవగాహన కలిగి ఉండాలని మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ పి.నరేందర్ తెలిపారు. సైబర్ జాగురుకత దివస్ ను పురస్కరించుకుని గురువారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌరస్తాలలో యువకులకు, పాఠశాలలో విద్యార్థులకు, కంపెనీలలో కార్మికులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మైలార్ దేవుపల్లి ఇన్స్ పెక్టర్ పి.నరేందర్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ వచ్చినా, మీ ఖాతా నెంబర్ అడిగిన చెప్పవద్దన్నారు. అనుమానం కలిగితే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మీకు బహుమతి వచ్చిందని చెప్పి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను కాజేయాలని చూస్తారని తెలిపారు. అలాంటి వారి మాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో క్రైం ఇన్స్ పెక్టర్ మక్సూద్ అలీ ఎస్ఐలు విశ్వంతరెడ్డి, పైడి నాయుడు, ఎఎస్ఐ లు కొండారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహిళ కానిస్టేబుల్ చందన తదితరులు పాల్గొన్నారు.


యువకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**కలెక్టర్ బి.యం సంతోష్**



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్6(ప్రభాత ఉదయం) రైతులు పండించిన వరి ధాన్యము చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం ధరూర్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రతి రైతుకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ ఏడాది జిల్లాలోని అన్ని మండలాలకు గాను మొత్తం 81 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.గతంలో రైతులు తమ ధాన్యాన్ని గిట్టుబాటు ధర రాకపోయినా రైస్ మిల్లర్లకు అమ్మకానికి ఇవ్వాల్సి వచ్చేదని, అయితే ఇప్పుడు ప్రభుత్వం స్వయంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం రైతు సంక్షేమానికి దారితీసే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. "ధాన్యంలో తేమశాతం 17% కి మించకూడదని తెలిపారు. రైతులు బాగా ఎండబెట్టి,తాళ్లు మట్టి లేకుండా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం తూకం వేసి,వివరాలు ఆన్లైన్‌లో అప్లోడ్ అయిన తర్వాత రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల వివరాలు వెల్లడిస్తూ,ఎ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389,సాధారణ రకానికి రూ.2,369, అలాగే సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇవ్వబడుతుందని చెప్పారు.రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కేంద్రాలకు ధాన్యం సరఫరా సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఇంతకుముందు జిల్లాలోని రైతులు తమ ఉత్పత్తిని కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు కేంద్రాలకు తరలించాల్సి వచ్చేదని, ఇప్పుడు కర్ణాటక నుండి ధాన్యం మన జిల్లాకు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్స్,గన్నీ బ్యాగ్స్, టార్పాలిన్లు వంటి అవసరమైన సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 2 లక్షల టన్నుల ధాన్యం, దాదాపు 500 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనుందని,ఇది రైతుల ఆదాయ వృద్ధికి, జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. గతంలో కొనుగోలు కేంద్రంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి,ఈ సంవత్సరం అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే పూర్తి ఏర్పాట్లు చేసినందున రైతులు సమన్వయంతో సహకరించి సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ఎ గ్రేడ్ వడ్లకు రూ.2,389,సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని, అదనంగా సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.రైతులు తమ పంటలను దళారులకు విక్రయించకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్మకాలు జరపాలని సూచించారు.అదేవిధంగా మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళా సంఘాల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు,తూకం సదుపాయాలు,టార్పాలిన్లు వంటి అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయని,రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం అమ్మకాలు పూర్తి చేసుకోవచ్చని అన్నారు.ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత రెండు నుండి మూడు రోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని,ఈ విధంగా ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తోందని తెలిపారు.పర్యావరణహిత వ్యవసాయం ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, "నేను కూడా రైతు బిడ్డనే.ఈసారి నా పొలంలో సగం భాగంలో యూరియా ఉపయోగించకుండా పంటలు పండిస్తున్నాని,రెండు మూడు రోజుల్లో ఆ పంట ఎంతగా పండుతుందో పరిశీలిస్తున్నాని తెలిపారు.భవిష్యత్తులో రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శ్రీనివాసులు,ఏఓ శ్రీలత,ఐకెపి సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాదికారి పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(ప్రభాత ఉదయం): జిల్లా లోని బచ్చన్నపేట మండలంలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాదికారి పింకేష్ కుమార్ గురువారం అకస్మాత్తుగా సందర్శించారు. మూడంతస్తులతో నిర్మించిన నూతన భవనాలను పరిశీలించారు, వరండాలో పూర్తిగా గ్రిల్స్ పెట్టాలని, విద్యార్థుల భద్రతకు అనుకూలంగా ఉండాలని ఇంజనీర్ లకు, కాంట్రాక్టర్ లకు సూచించారు. నూతన భవనం చుట్టూ మొక్కలు నాటి సుందరీకరణ చేయాలని పాఠశాల ప్రత్యేక అధికారిణి కి సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని,వచ్చే పదవ, ఇంటర్ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. పాఠశాల స్టోర్ గదిని గమనించి కూరగాయలు, ఆహార సామాన్లను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను ఉపయోగించరాదని, ప్రాథమిక పాఠశాల కు సంభందించిన 2 గదుల్లో ఉన్న ఇతర డిపార్ట్మెంట్ వారిని ఖాళీ చేయించి వాటిని వినియోగించుకోవాలని సూచించారు, అందులో పని చేస్తున్న అంగన్వాడి సెంటర్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖాళీ చేయించడం లో ప్రాథమిక పాఠశాల వారికి సహకరించాలని ఎంపీడీవోని ఆదేశించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల పోచన్నపేట ను సందర్శించారు అక్కడ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా వేసిన వాల్ పెయింటింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం, రీడింగ్ కార్నర్స్ ను పరిశీలించారు. విద్యార్థుల రోజు వారి హాజరును పెంచాలని, తల్లి తండ్రులతో మాట్లాడి విద్యార్థుల గైర్హాజరును తగ్గించాలని ఉపాధ్యాయులను కోరారు. పూర్వ ప్రాథమిక పాఠశాల ఇన్స్ట్రక్టర్, ఆయా బాధ్యత తీసుకొని పూర్వ ప్రాథమిక పాఠశాల గురించి గ్రామంలో ప్రచారం చేయాలని, విద్యార్థుల సంఖ్యను పెంచాలని వారిని కోరారు. విద్యార్థులు పరిశుభ్రమైన, ఆరోగ్యకర మైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త, చెట్ల పోదలను శుభ్రం చేయాలని, విద్యార్థులు గేమ్స్ ఆడటానికి అనుకూలంగా గ్రౌండ్ ను తయారుచేయాలని ఉపాధ్యాయులను సూచించారు. వారి వెంట ఏఎంఓ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం, ఎంఇఓ వెంకటరెడ్డి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డి ఈ రవీందర్, ఎంపీవో మల్లికార్జున్ లు ఉన్నారు.



కేజీబీవీ నూతన భవనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్




శ్రీనిధి కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# పేద మహిళల ఆర్థిక అభ్యున్నతికై స్త్రీ నిధి

### క్రెడిట్ ప్లాన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి

### వేగవంతంగా లోన్ రికవరీ: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(ప్రభాత ఉదయం): స్త్రీ నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ పనితీరు, ఆర్థిక ప్రణాళికలు రుణాల పంపిణీ మీద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు. ముందుగా, స్త్రీ నిధి క్రెడిట్ ప్లాన్ మీద రివ్యూ చేస్తూ... బ్యాంకు లింకేజి రుణాలకు సంబందించి...ఎస్ఎచ్జి సంఘాలు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్ఎచ్జి లో కొత్త సభ్యులను చేర్చుకోవాలని, ప్రతి మంగళవారం, శనివారం రికవరీ డే గా పెట్టుకోని వచ్చే మార్చ్ 2026 వరకు జిల్లా లో ఎన్పిఎ లేకుండా స్త్రీ నిధి లో బ్యాంకు లింకేజి, సామజిక పెట్టిబడి నిధి లో ఎలాంటి డ్యూ లేకుండా చూడాలన్నారు. క్లస్టర్ స్థాయి లో, బ్యాంకు లెవల్ లో మీటింగ్ పెట్టుకోని లోన్ రికవరీ మీద రివ్యూ చేయాలన్నారు. నిధులను దుర్వినియోగం చేసినట్లు, సోషల్ అడిట్ లో తెలీతే అట్టి వారికి నోటిస్ లు ఇచ్చి, 15 రోజుల లోగ లోన్ రికవరీ చేయాలన్నారు. లోన్ భీమా, ప్రమాద భీమా కి సంబందించిన పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ లు, ఏపీఎం లు సమన్వయము గా పనిచేసి నెలకి ఒకసారి సమావేశాన్ని పెట్టుకొని జిల్లాను రాష్ట్ర స్థాయి లో ఎన్పిఎ లేని ఆదర్శ జిల్లాగా మార్చాలన్నారు. మండలానికి ఒక ఇటుకల తయారీ, సెంట్రింగ్, పరిశ్రమ ను ఏర్పాటు చేయాలన్నారు.. ఉల్లాస్, టాస్ కార్యక్రమం లో భాగం గా నమోదు అయిన ప్రతి ఎస్ఎచ్జి సభ్యురాలు పరీక్షలలో ఉత్తిర్నత అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లా లో 50 వనితా టీ స్టాల్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశం లో డి ఆర్డీ ఓ వసంత, ఏపీడీ నూరోద్దీన్, స్త్రీ నిధి డైరెక్టర్ భాగ్య లక్ష్మి,, స్త్రీ నిధి ఆర్ఎం నిర్మల, ఎంపీడీఓ లు, ఏ పి ఏం లు,సీసీ లు తదితరులు పాల్గొన్నారు.



# గట్టులో డ్రాప్ అవుట్ రీ-ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (ప్రభాత ఉదయం) "చదువు అనే ఆయుధాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు అందిస్తే, రేపు ఆ పిల్లలు మీ కష్టాన్ని శాశ్వతంగా తొలగిస్తారు" అని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక పర్యవేక్షణ బృందం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం గట్టు మండలంలోని బల్గేరా గ్రామంలో జిల్లా పర్యవేక్షణ అధికారుల బృందం "డ్రాప్ అవుట్ మరియు రీ-ఎన్రోల్మెంట్ డ్రైవ్"లో భాగంగా బడికి వెళ్లని పిల్లలను, మధ్యలో బడి మానివేసి పంట పొలాలకు వెళ్తున్న విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించారు. అధికారులు బడికి వెళ్లని పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ తరువాత వారిని మిట్టదొడ్డి, చాగదోన, మాచర్ల పాఠశాలల్లో చేర్పించి, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. చిన్నారులను వయసుకు మించిన పనులకు తీసుకెళ్లినట్లయితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని అధికారుల బృందం హెచ్చరించింది. పిల్లలను బడి మానిపించి పొలాలలో పనిచేయించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. "పిల్లలను పొలాల వైపు కాకుండా తరగతి గది వైపు నడిపించండి. మీకు చదువు లేకపోవచ్చు, కానీ మీ బిడ్డకు చదువు అనే అదృష్టాన్ని మీరు ఇవ్వండి. నేటి కష్టం మీది కావచ్చు కానీ రేపటి విజయగాథ మీ బిడ్డది అవుతుంది" అని తల్లిదండ్రులకు ప్రోత్సాహాన్ని నింపారు. అలాగే సంగాపూర్ శివారులో పత్తి చేనులో పనిచేస్తున్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన విద్యార్థులను గుర్తించి వారికి కూడా కౌన్సిలింగ్ ఇచ్చి ప్రతిరోజు స్కూల్‌కు హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీడిఓ చెన్నయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిపిఓ రవి మరియు ప్రభుత్వ అధికారుల బృందం పాల్గొన్నారు.



నీట మునిగిన వరి పంటను పార్శిలిస్తున్న జిల్లా కలెక్టర్

# స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్ మండలాల్లో కలెక్టర్ పర్యటన

### ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలి

### రైతులకు అండగా ప్రభుత్వం: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(ప్రభాత ఉదయం): విద్యార్థులు ప్రతి రోజు కాలేజ్ కి రావాలని, బాగా చదవి కేరిర్ లో సెటిల్ అవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బేషా షేక్ అన్నారు. గురువారం స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్ మండలాల్లో కలెక్టర్ పర్యటించి, పలు పరిశీలనలు చేసారు.ముందుగా స్టేషన్ ఘనపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని సందర్శించి, కాలేజ్ పరిసరాలను పరిశీలించి, కావలిసిన అదనపు వసతుల పైన కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్ లతో చర్చించారు.విద్యార్థుల హాజరు శాతం పెరగాలని, దీనిపై న లెక్చరర్ లు దృష్టి పెట్టాలన్నారు.అనంతరం శివుని పల్లె గ్రామం లోని ఐకేపీ ధాన్యం కేంద్రానికి వెళ్లి, ఇప్పటివరకు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలని,తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి ఆన్లైన్ లో ట్యాబ్ నమోదు ప్రక్రియ ను పూర్తి చేసి ట్యాగ్ చేసిన మిల్లకు తరలించాల్లన్నారు.వర్షాలు తగ్గినందునరైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి త్వరగా మిల్లులకు పంపాలన్నారు.కేంద్రాల నిర్వాహకులు, కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.ఇటీవల కురిసిన మొంత తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పంటల పరిశీలన లో భాగంగా, జాఫర్ ఘడ్ మండలం, టీ. బి . తండా గ్రామంలోని రైతు దర్శియ వరి పంట పొలాన్ని కలెక్టర్ క్షేత్ర సందర్శన చేసారు.నష్ట తీవ్రత గురించి రైతుల తో మాట్లాడి, పంట నష్ట నమోదు గురించి డిఏఓ, ఏఓ, ఎఈఓ లను త్వరగా %ఖుజూజూ% లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల సాగరం గ్రామ చెరువు నిండి .. ఇసుక మేటలు వేసిన పొలాలను క్షేత్ర సందర్శించి... గ్రామ రైతులతో కూడా మాట్లాడి నష్ట పోయిన పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తామని ధైర్యన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, తహసీల్దార్, ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఒక్క మంచి పని కూడా చేయలేదు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలి

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబర్ 6 (ప్రభాత ఉదయం)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఎర్రగడ్డ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధాల హామీలతో ప్రభుత్వంలోకి వచ్చిందని, రెండేళ్లు గడిచినా కూడా ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ చేస్తున్న విధ్వంసాన్ని ప్రజలు ఇప్పటికే గమనించి తిరిగి కేసీఆర్ పరిపాలనే కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు

గద్వాల జిల్లా ప్రతినిధి(కేటిదొడ్డి) నవంబర్6(ప్రభాత ఉదయం)రైతులు దళారీల బారినపడి నష్టపోవద్దనే ప్రభుత్వం వరిధా న్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు కోరారు. గురువారం కేటిదొడ్డి మండలం కొండాపురం, గంగన్ పల్లి గ్రామాలలో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ ఏడాది ధాన్యం మద్దతు ధరను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ. 2,389, సాధారణ రకానికి రూ2.369 మద్దతు ధర ఇస్తుందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా వరిధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కొండాపురం పంచాయతీ కార్యదర్శి శంషాద్ బేగం, ఐకేపీ ఎపిఎం మద్దిలేటి, సీసీ ఈదన్న, సెంటర్ ఇంచార్జ్ వినోదమ్మ, నాయకులు యుగంధర్ గౌడ్, భీంరెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ను పరామర్శించిన హనుమంతు నాయుడు

# హరీష్ రావు తండ్రి సత్యనారాయణ దశదిన కర్మ

### పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 6(ప్రభాత ఉదయం) మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ఇంచార్జ్ హనుమంతు నాయుడు పరామర్శించారు. గురువారం హైదరాబాద్ నార్సింగి లోని ఓం కన్వెన్షన్‌లి లో మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతండ్రి సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులుఅర్పించార.ఈ కార్యక్రమంలో మోనేష్,తిరు మలేష్, రజినీబాబు,చిన్న యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణాపురంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రశాంత్, మాజీ సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి

# రైతు పండించిన ప్రతి పంట గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది:

### మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్

### అన్నదాతకు అండగా ప్రభుత్వం: మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి

కొత్తకోట, నవంబర్ 6(ప్రభాత ఉదయం) రైతు పండించిన ప్రతి పంట గింజ ను ప్రభుత్వం కొనుగోలు చేసి అండగా నిలుస్తుందని వనపర్తి రోడ్డు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ అన్నారు. గురువారం మండలంలోని రామ కృష్ణాపురం గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ మండల పార్టీ అధ్యక్షులు బీచుపల్లి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నలకు ఎల్లవేళలా తోడుగా ఉంటూ వారి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. వ్యవసాయం చేసే రైతన్నకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు.మాజీ సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... అన్నదాతలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు . మండల మాజీ ఉపాధ్యక్షులు బి రాములు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు శివరాములు ,కాంగ్రెస్ పార్టీ ప్రజెంట్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాఘవేంద్ర , సెంటర్ ఏజెంట్ మైమొద్, హమాలీ సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

# నేడు "వందేమాతరం" సామూహిక గీతాలాపన

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (ప్రభాత ఉదయం): మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న, (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు.కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పరిశోధన సంస్థలు, పరిశ్రమలు రైతులకు అనుసంధానకర్తలుగా ఉండాలి



పరిశ్రమల నిర్వాహకులకు డీ ఆర్ ఆర్ దాన్ 75 గురించి వివరిస్తున్న డాక్టర్ అబ్దుల్ ఫియాజ్




ఇండస్ట్రీ మీట్ కు సంబంధించిన బ్రోచర్ ను సంస్థ శాస్త్రవేత్తలతో కలసి ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం



ఇండస్ట్రీ మీట్ కు వచ్చిన వారికి వరి పొలాలను చూపుతున్న మహిళా శాస్త్రవేత్త

## ఐసీఏఆర్ డీడీజీ డాక్టర్ డి కె యాదవ్

బుద్వేల్, నవంబరు 6 (ప్రభాత ఉదయం) : విత్తన పరిశోధన సంస్థలు కనుగొనే నూతన వంగడాలను పరిశ్రమల నిర్వాహకులు రైతులకు ఉపయోగపడే విదంగా అభివృద్ధి చేసినప్పుడు వాటి ఫలాలు రైతులతో పాటు దేశ ఆర్థికాభివృద్ధికి అందుతాయని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సెస్) డాక్టర్ డి కె యాదవ్ అన్నారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన మండలి (ఐఐఆర్ఆర్) లో గురువారం ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం అధ్యక్షతన ఇండస్ట్రీ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిశ్రమల నిర్వాహకులు, వరి శాస్త్రవేత్తలు, అగ్రి ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధుల నుద్దేశించి డాక్టర్ డి కె యాదవ్ ఆన్ లైన్ విధానంలో డిల్లీ నుంచి మాట్లాడారు. జాతీయ వరి పరిశోధన సంస్థ రూపొందిస్తున్న మేలైన నూతన వరి విత్తనాలను పరిశ్రమలు ఎక్కువ శాతంలో పండించి దేశ రైతులకు అవసరమయ్యే విదంగా చూడాలన్నారు. విదేశాలకు ఎగుమతులు చేసే విదంగా వరి ఆహార ఉత్పత్తులు ఉండాలన్నారు. జాతీయ వరి పరిశోధన సంస్థ చేపడుతున్న పరిశోధనలు, రైతులకు ఉపయోగపడే విధానాలను డాక్టర్ డి కె యాదవ్ అభివనందించారు.

**88 వరి రకాలను కనుగొన్నాం: డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం :**

సమావేశానికి అధ్యక్షత వహించిన ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ, తమ సంస్థ



పరిశ్రమల నిర్వాహకులు, శాస్త్రవేత్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

కనుగొన్న నూతన వరి రకాలను దేశ రైతులకు అందించడానికి ప్రైవేటు సంస్థలతో కలసి ఎక్కువ మొత్తంలో పండించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఐఐఆర్ఆర్ 84 వరి రకాలు, 4 హైబ్రిడ్ లను కనుగొనగా, వాటిలో గడచిన ఐదు సంవత్సరాలలో 30 రకాలు, మూడు హైబ్రిడ్ లు ఉన్నాయన్నారు. తమ సంస్థ కనుగొన్న ఇంప్రూవ్డ్ సాంబ మసూరి చాలా ప్రసిద్ధి చెందిందని, ఆ రకాన్ని నాలుగు కంపెనీలు ఒక మిలియన్ హెక్టార్లలో పండించడానికి ఒప్పందం తీసుకుని పనిచేస్తున్నాయన్నారు. తక్కువ గ్లైజమిక్ ఇండెక్స్, ఎక్కువ జింక్ కలిగిన డీఆర్ఆర్ ధాన్ 48 రకం వరి ఉత్పత్తులను గ్లైమినా అనే కంపెనీతో పాటు మరో మూడు కంపెనీలు కలసి 1.5 లక్షల హెక్టార్లలో పండిస్తున్నారన్నారు. తక్కువ మోతాదు లో భాస్వరం వేసి పండిస్తున్న డీఆర్ఆర్ ధాన్ 60 రకాన్ని అభివృద్ధి చేసిన ఘనత వరి పరిశోధన సంస్థ కే దక్కుతుందన్నారు. దీని వల్ల దేశ రైతులు డీఏపీ ఎరువులను తక్కువగా వాడుతున్నారన్నారు. ఎక్కువ ఉత్పత్తులను ఇచ్చే డీఆర్ఆర్ దాన్ 75 రకం ను ఐఐఆర్ఆర్ రూపొందించిందని, దీని కాండం బలంగా ఉంటుందన్నారు. ఇప్పటి వరకు ఐఐఆర్ఆర్ కనుగొన్న వరి విత్తనాలు ఎక్కువ శాతంలో పండించడానికి 12 కంపెనీలు, 15 ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్లు ముందుకు వచ్చాయని డాక్టర్ మీనాక్షి సుందరం తెలిపారు. దేశ వ్యాప్తంగా 45 మిలియన్ హెక్టార్లలో వరి పండుతుండగా, వరి పరిశోధన సంస్థ రూపొందిం చిన రకాలు 4.5 మిలియన్ హెక్టార్లలో పండిస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు కనుగొంటున్న వరి రకాలకు రాజేంద్రనగర్ లోని వరి పరిశోధన సంస్థ లో ఉన్న అల్ ఇండియా కో ఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్టు ఆన్ రైస్‌లోనే వెరైటల్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఇండస్ట్రీ మీట్ లో పాల్గొన్న వారికి రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ పంటపొలాలను ఆ సంస్థ శాస్త్రవేత్తలు చూపించి ఇక్కడ చేపడుతున్న పరిశోధనలను వివరించారు. ఆన్‌లైన్‌లో సమావేశానుద్దేశించి ఐసీఏఆర్ కు చెందిన డాక్టర్ ఎస్ కె ప్రధాన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ లు డాక్టర్ ఎస్ వి సాయి ప్రసాద్, డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు, డాక్టర్ సి.కన్నన్, అగ్రి ఇన్నోవేషన్ బిజినెస్ మేనేజర్ దృవ, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కళ్యాణి ఎం బర్బాదికర్ లు పాల్గొన్నారు.



మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

బుద్వేల్, నవంబరు 6 (ప్రభాత ఉదయం) ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో బాగంగా గురువారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కర్యాలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మైనారిటీ మహిళలకు 200 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికరతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో బాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లు అందచేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పేదరికం లో ఉన్న మైనారిటీ మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మైనారిటీ మహిళలు ఆర్థికంగా లాభపడేందుకు ఈ కార్యక్రమం సహాయపడుతుందన్నారు. మహిళలకు వృత్తి నైపుణ్యాలను పెంచి వారికి ప్రభుత్వం అండగా ఉం డటానికి అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. రెండు వందల మంది మైనారిటీ మహిళల కుటుంబాలలో ఈ పథకం వెలుగులు నింపుతుందన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా స్థిరపడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మైనారిటీ మహిళలు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ ంలో రంగారెడ్డి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నవీన్ రెడ్డి కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటిని పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



కూకట్ పల్లి, నవంబర్ 6 (ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం మహిళా శక్తి ప్రతిఫలంగా నిలవాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి, వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సునీత, సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అందుకే ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీ వెనుక నిలబడాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం సమృద్ధి కలిగించే పథకాలను అమలు చేస్తోంది అని పేర్కొన్నారు.

## అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు తాను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్లో మృతి

### డ్రగ్స్ అధిక మోతాదులో తీసుకున్నందుకే మరణించి ఉంటాడని అనుమానిస్తున్న పోలీసులు



మహమ్మద్ అహ్మద్

బుద్వేల్, నవంబరు 6 (ప్రభాత ఉదయం) అనుమానస్పద స్తితిలో తాను నివసిస్తున్న ఓ అ పార్ట్మెంట్ లో పాతబస్తీ జహనూమ షాహ ప్యాలెస్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు మరణించాడు. అతని మరణానికి డ్రగ్స్ అధికంగా తీసుకోవడమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ బవానీకాలనీ ని అనుకున్న ఉన్న కెన్వర్త్ అపార్ట్మెంట్స్ లోని టవర్ -1 లో గల 805 ప్లాట్ లో జహనూమ కు చెం దిన సెల్ఫోన్ మెకానిక్ మహ్మద్ అహ్మద్ (26) నివాసం ఉంటున్నాడు. అతనితో పాటు అతాబిపూర్ చింతల్మెట్ ప్రాంతానికి చెందిన టైల్స్ పనులు చేసే సయ్యద్ బిన్ సలామ్ (23) ఉం టున్నారు. వీరితో పాటే షేక్ జారా (20) అనే మహిళ, కొల్కత్తా కు చెందిన మొమతా బిస్వాస్ అనే మరో మహిళ కూడా ఉంటున్నారు. కెన్వర్త్ అపార్ట్మెంట్ లో మహ్మద్ అహ్మద్ బుదవారం రాత్రి 1 -30 గంటల సమయంలో మరణించారు. సమాచారం అందుకున్న రాజేం ద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి లు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా, మహ్మద్ అహ్మద్ మరణించి ఉన్నాడు. కారణాలు తెలియరాలేదు. అనుమానంతో అక్కడున్న సయ్యద్ బిన్ సలామ్ కు డ్రగ్స్ పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చింది. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**డ్రగ్స్ అధికంగా తీసుకోవడం కారణంగానే మహ్మద్ అహ్మద్ మరణించి ఉంటాడు : ఇన్స్పెక్టర్**

కెన్వర్త్ అపార్ట్ మెంట్ లో ఉంటున్న మహ్మద్ అహ్మద్ బుదవారం ఉదయం లక్ష్మీకాపూల్ వెళ్ళి చిన్న ప్యాకెట్ లో డ్రగ్స్ తెచ్చుకున్నట్లు గదిలో ఉన్న మిగతా సభ్యులు తెలిపారు. అది త్రాగిన అతను పడుకున్నాడని, రాత్రి 1:30 గంటలకు మరణించాడని గది లో ఉన్నవారు చెబుతున్నారు.

మహ్మద్ అహ్మద్ డ్రగ్స్ తీసుకున్నట్లు పరీక్షలలో తేలిందని, సయ్యద్ బిన్ సలామ్ కూడా డ్రగ్స్ తీసుకున్నాడని పరీక్షలో తేలిందన్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు అమ్మాయిలు ఇద్దరు యువకులు ఎందుకు ఉన్నారు.. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. రెండు నెలలుగా వీరు కెన్వర్త్ అపార్ట్మెంట్ లో ఉంటున్నట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటన పై పూర్తి విచారణ చేస్తున్నామని రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి తెలిపారు.

**అపార్ట్మెంట్ లలో ఒంటరి మహిళలు, పురుషులు కలసి ఉంటే సమాచారం ఇవ్వాలి : ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి :**

అపార్ట్మెంట్లలో ఒంటరి మహిళలు, పురుషులు కలసి ఉంటుంటే వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలి. వాచ్మెన్లు, అపార్ట్మెంట్ నిర్వాహకులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైన డ్రగ్స్ తీసుకున్నట్లు తెలిసినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసినా, స్థానిక పోలీసులకు కానీ 100కు కాని డయల్ చేయాలన్నారు.

## విధుల్లో ఉన్న వైద్య సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు

### చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేసిన వైద్య సిబ్బంది

పటాన్ చెరు, నవంబర్6(ప్రభాత ద ఉదయం) విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, భయబ్రాంతులకు గురి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిన్నారం మండల కేంద్రము వైద్యాధికారిణి కోమలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో తాత్కాలిక విధులు నిర్వహిస్తున్న జయమ్మ భర్త మంగలి శేఖర్ అనే వ్యక్తి వైద్య సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసి బెదిరింపులకు దిగాడు. దీంతో ఆందోళన చెందిన వైద్యాధికారిణి కోమలి తన సిబ్బందితో కలిసి జిన్నారం పోలీసులకు ఈ మేరకు పిర్యాదు చేశారు.సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.



గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ ఇంజనీరింగ్ విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పదోన్నతి పొందిన రాజేంద్రనగర్ సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ ఇం జనీరింగ్ విభాగం డీఈ దివ్యజ్యోతి, ఏఈ నర్సింహ్మమూర్తి, నాగిరెడ్డి, రాజేశ్, నాక్ ఇంజనీర్ హమీద్, వర్క్ ఇన్స్పెక్టర్లు రాజు, హమీద్, దనుంజట్లు

- బుద్వేల్, ప్రభాత ఉదయం



రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ లో జరిగే కార్యక్రమాలను తరచు కవర్ చేస్తున్న పాత్రికేయులు బుచ్చయ్య, భీమయ్య, చందు లకు మొక్కలను బహుకరిస్తున్న ఆ సంస్థకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కల్యాణి, తదితరులు

## వందేమాతరం సామూహిక గీతాలాపనలో అందరూ పాల్గొనాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపు



పటాన్ చెరు, నవంబర్6(ప్రభాత ఉదయం) మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన “వందే మాతరం” జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7వతేది (శుక్రవారం) సంగారెడ్డి కలెక్టరేట్ జిల్లా కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతరం గేయాన్ని ఆలపించాలని సూచించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమం అనంతరం సంబంధిత ఫోటోలు, వివరాలను అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## చీమల భయంతో గృహిణి ఆత్మహత్య



పటాన్ చెరు, నవంబర్6(ప్రభాత ఉదయం) చీమల భయంతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్ పూర్ లో మంగళవారం నాడు నవ్య హోమ్స్ లో నివాసం ఉంటున్న వివాహిత డి మనిషా(25) చీమలకు భయపడి(మైర్మేకోఫోబియా) ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని బలవన్మరణం చెందింది. మూడు సంవత్సరాల క్రితం మృతురాలు మనీషాకి మంచిర్యాల వాసి అయిన శ్రీకాంత్ అనే వ్యక్తితో వివాహం జరిగినది. వారికి అన్విక అనే ఒక కూతురు జన్మించింది. రెండున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరీత్యా భార్య భర్తలిద్దరూ అమీన్‌పూర్‌కి వచ్చి నవ్య హోమ్స్ నందు నివాసం ఉంటున్నారు. అయితే మృతురాలు మనీషాకి చిన్నప్పటి నుండి చీమలు అంటే విపరీతమైన భయం. మంగళవారం ఉదయం భర్త డ్యూటీకి వెళ్లగా సాయంత్రం సమయంలో భర్త ఇంటికి వచ్చి చూసేసరికి తలుపు లోపలి నుండి గడియ పెట్టి ఉండడంతో చుట్టుప్రక్కల వారి సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా మనీషా ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆగదిని పరిశీలించగా అక్కడ ఒక నోట్ బుక్‌లో మృతురాలు రాసిన సూసైడ్ నోట్ లభించింది. అందులో “ శ్రీ ఐయాం సారీ ఈ చీమలతో బ్రతకడం నావల్ల కావట్లేదు.. కూతురు అన్వి జాగ్రత్త అన్నవరం, తిరుపతి, ఎల్లమ్మ మొక్కులు తీర్చండి” అని రాసి ఉంది.ఈ సూసైడ్ నోట్‌తో ఆమెలోని ఫోబియా తీవ్రతను, మానసిక క్షోభను తెలియజేసే విధంగా ఉంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మృతుడు తులసి సింగ్ ఫైల్ ఫోటో

పటాన్ చెరు, నవంబర్ 6( ప్రభాత ఉదయం) బొల్లారం మున్సిపల్ పరిధిలోని రింగ్ రోడ్డు సర్వీస్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో సర్దార్ తులసి సింగ్ (38) అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. స్థానిక అంబేద్కర్ కాలనీ వైపు తులసి సింగ్ కాలకృత్యాలు తీర్చుకోవటానికి నడుచుకుంటూ వెళుతుండగా గండి గూడెం వైపు నుండి వచ్చిన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ఢీ కొట్టడంతో మృతుడు చికిత్స పొందుతూ మరణించాడు. ఎర్వసాయి మౌనిందర్ రెడ్డి అనే వ్యక్తి తన బైక్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి మృతుడి ని ఢీ కొట్టడంతో మృతునికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బాచుపల్లి లోని మమత ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తులసి సింగ్ మరణించాడు. అతని భార్య సర్దార్ దేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి చెప్పారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608